క్లుప్తంగా

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

● ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గండిగూడెం గ్రామంలో పీఎంఆర్ యువసేన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు సామాజిక సేవ అలవర్చుకోవాలన్నారు. పీఎంఆర్ యువసేన సేవల్ని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు

పటాన్‌చెరు టౌన్: ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పటాన్ చెరు ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు అన్నారు. మంగళవారం పటాన్‌చెరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఆటో డ్రైవర్లకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ...ఆటో డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దన్నారు. ఇష్టారాజ్యంగా రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయొద్దని సూచించారు.

విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ



భూమి పూజలో పాల్గొన్న కౌన్సిలర్లు, నాయకులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ చౌరస్తాలో శివాజీ, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, అంబేడ్కర్ విగ్రహాల ఏర్పాటుకు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. కౌన్సిలర్లు కొల్లూరి భరత్, శ్రీశైలం యాదవ్, నాగరాజు, తెల్లాపూర్ సొసైటీ చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్‌లు, రాజిరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, పాల్గొన్నారు.

అఖిల భారత రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం



జెండా ఆవిష్కరించిన అఖిల భారత రైతు సంఘం నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): తేర్పోల్‌లో మంగళవారం అఖిల భారత రైతు సంఘం ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక రైతాంగ పోరాటాలు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు నల్ల చట్టాలను వెనక్కు తీసుకొనే విధంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశం, మండల నాయకులు మాణయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

నారాయణఖేడ్: సిర్గాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు బాబు, సంజీవులు ఖేడ్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సిర్గాపూర్ మండల అధ్యక్షుడు సంజీవరావు, రమేశ్ చౌహాన్, యాదవరావు పాల్గొన్నారు.



పటాన్‌చెరు టౌన్: నివాళి అర్పిస్తున్న శ్రీకాంత్ గౌడ్



రామచంద్రాపురం(పటాన్‌చెరు): నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్



జోగిపేట(అందోల్): జోగిపేటలో పూలే జయంతిలో బీఆర్‌ఎస్ నాయకులు

జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి



పటాన్‌చెరు టౌన్: నివాళ్లు అర్పిస్తున్న నీలం మధు ముదిరాజ్



పటాన్‌చెరు: నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్తని, ఆయన ఆలోచనలు, ఆశయాలను ప్రతీ ఒక్కరు కొనసాగించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూలే చిత్ర పటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేశ్ పాల్గొన్నారు.

సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు పిలుపునిచ్చారు.

జోగిపేట(అందోల్): మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందోల్–జోగిపేట మున్సిపల్ చైర్మెన్ జి.మల్లయ్య అన్నారు. ఎంపీపీ జోగు బాలయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు డీబీ నాగభూషణం, మల్లికార్జున్, ఎంపీటీసీ నర్సింలు, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని, పూలే, అంబేడ్కర్ స్ఫూర్తితో మనువాదాన్ని మట్టు పెట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్యం అన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: బలహీన వర్గాల్లో ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి, సాధికారతకు కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే అని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఇస్నాపూర్‌లోని తన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. విద్యకోసం కృషి చేసిన మహనీయుడు పూలే అని బీజేపీ పటాన్‌చెరు డివిజన్ అధ్యక్షుడు నాగరాజు యాదవ్ అన్నారు. జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలోని వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ పుష్పనగేష్, బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో, భెల్ టౌన్‌షిప్‌లో ఓబీసీ అసోసియేషన్ కార్యాలయంలో భెల్ జీఎంలు శ్రీనివాస్ రావు, చంద్రశేఖర్, మగేంద్ర వర్మన్‌లు నివాళులు అర్పించారు. ఏజీఎంలు సుజనా, సంజయ్ కుమార్, ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్‌రాజ్ పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): పూలే స్ఫూర్తిని కొనసాగించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేశ్ పేర్కొన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి హర్షిత్, కోశాధికారి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు సిద్ధార్థ,సురేష్, శివ, సాయి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు. టీపీటీఎఫ్ నాయకులు, టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు నివాళులు అర్పించారు.

నారాయణఖేడ్: నారాయణఖేడ్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి, మున్సిపల్ ఉప ఫ్లోర్ లీడర్ దారం శంకర్, కౌన్సిలర్లు వివేకానంద్, రాజేష్ చౌహాన్, పీఏసీఎస్ చైర్మన్ శోభ అశోక్‌రెడ్డి, సద్దాం, హన్మాండ్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మురళీధర్, ఆర్ఐ మాధవరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజు పటేల్, కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొటారి నర్సింహులు నివాళులు అర్పించారు.

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్దగల మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు ఎండి, జావిద్, మున్సిపల్ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి, తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, టీజీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దొడ్ల వెంకట్, కౌన్సిలర్లు విద్యాసాగర్‌రెడ్డి, ఇంద్రమోహన్‌గౌడ్, విశ్వనాథం, తదితరులు నివాళులు అర్పించారు.

జహీరాబాద్: బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ అధ్యక్షుడు మొహియొద్దీన్, ఎంఆర్‌పీఎస్ కార్యాలయంలో ఎంఎస్‌పీ జిల్లా కో–కన్వీనర్ అబ్రహం మాదిగా నివాళులర్పించారు.

జహీరాబాద్ టౌన్: మున్సిపల్ కార్యాలయంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాములు నేత, ముదిరాజ్ సంఘం నాయకులు నారాయణ, దత్తాత్రి, బీఎస్‌పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావణ్‌సిద్ధు నివాళులు అర్పించారు.

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారంలో బీఆర్‌ఎస్ యువజన నేత ప్రవీణ్‌రెడ్డి, గుమ్మడిదలలో సర్పంచ్ నర్సింహారెడ్డి నివాళులర్పించారు.



కొండాపూర్(సంగారెడ్డి): నివాళులు అర్పిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు



నారాయణఖేడ్: నివాళులు అర్పిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి



సదాశివపేట(సంగారెడ్డి): నివాళులర్పిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్

టీ సేవ్ లోగో ఆవిష్కరణ

కొండాపూర్(సంగారెడ్డి): వైఎస్సార్ తెలంగాణ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం అసెంబ్లీ కో–ఆర్డినేటర్ సాయినాథ్ రెడ్డి టీ –సేవ్ లోగోను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా, పార్టీ కార్యాచరణలో భాగంగా నిరుద్యోగ సమస్యపై ఉమ్మడి పోరాటం చేసేందుకు షర్మిలమ్మ టీ సేవ్ ఫోరం ఏర్పాటు చేసిందన్నారు. అన్ని పార్టీలను ఆహ్వానించి పార్టీలకతీతంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారన్నారు. ఎల్లయ్య, సురేశ్, దేవదాస్, నర్సిములు, మహిపాల్, రమేష్, మోహన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

మునిపల్లి(అందోల్): కంకోల్ గ్రామంలో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని అంబేడ్కర్ సంఘం సభ్యులు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, ఎంపీపీ శైలజా శివశంకర్, జడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్, సర్పంచ్ విశ్వనాథం పాల్గొంటారని తెలిపారు.

విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న విశ్వనాథ్

జహీరాబాద్: మన్నాపూర్‌లో గల బీరప్ప స్వామి ఆలయం వద్ద బోరు వేయించేందుకు తట్టు విశ్వనాథ్ విరాళం అందజేశారు. మంగళవారం ఆనెగుంట గ్రామానికి చెందిన ఆయన్ను గొల్లకురుమ సంఘం సభ్యులు సంప్రదించగా రూ.65వేల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఎఫ్ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎం.జి.రాములు, భాస్కర్, తట్టు నారాయణ, కురుమ సంఘం నాయకులు చంద్రన్న, దశరథ్, వెంకట్, కరణ్‌రాజ్ పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడికి సన్మానం



శంకర్‌ను సన్మానిస్తున్న సంజీవరెడ్డి

నారాయణఖేడ్: నారాయణఖేడ్ నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు అవుటి శంకర్ ముదిరాజ్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డిలు మంగళవారం శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ముదిరాజ్ కులస్తుల ఐక్యత, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. మనూరు పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్, నాయకులు గుండుపాటిల్, అనిల్ పాటిల్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఎల్‌ఓసీ అందజేత**



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

సంగారెడ్డి మున్సిపాలిటీ: చౌటకూర్ మండలం వెండికోల్ గ్రామానికి చెందిన సింగీతం అశోక్‌కు రూ.2.50లక్షల చెక్కును అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ మంగళవారం అందజేశారు. మెరుగైన వైద్యం నిమిత్తం మంజూరైన ఎల్‌ఓసీని అందజేశారన్నారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్ష, కార్యదర్శులు చౌకంపల్లి శివకుమార్, నాగులపల్లి శ్రీహరి, ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, వెండికోల్ మాజీ సర్పంచ్ భోజన్నగారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **రక్తదానం**

రాయికోడ్(అందోల్): రాయికోడ్‌లో కొనసాగుతున్న వీరభద్రేశ్వరుని జాతర సందర్భంగా వీరభద్ర యువజన సంఘం మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ప్రభులు రక్తదాతలను అభినందించి సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది దివ్యజ్యోతి, విజయ్‌కుమార్, రేణుక పాల్గొన్నారు.

◆ **15న మున్సిపల్ కార్యాలయంలో రుణమేళా శిబిరం**

సదాశివపేట(సంగారెడ్డి): ఈ నెల 15న ఉదయం11 గంటలకు మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్న రుణమేళా శిబిరానికి హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ ఎస్. కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

◆ **భానూర్‌లో బీరప్ప స్వామి జాతర**

పటాన్‌చెరు టౌన్: భానూర్ గ్రామంలో శ్రీ బీరప్ప స్వామి కామరాతి కల్యాణ మహోత్సవానికి పటాన్ చెరు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ సోమవారం రాత్రి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండల అధ్యక్షుడు సుధ్దాకర్ గౌడ్, ఎంపీటీసీ గడ్డంశ్రీశైలం, యాదగిరి, నరేందర్, అంజిరెడ్డి, గోపాల్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

◆ **ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం**

కోహీర్(జహీరాబాద్): శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణా పనులను మంగళవారం ప్రారంభించారు. సంగారెడ్డి సంభాగ్ అధ్యక్షుడు సాయిరెడ్డి విఠల్‌రెడ్డి దాతల ఔధార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది అనసూయ మహిపాల్‌రెడ్డి, ముద్దడి సుభాష్‌రెడ్డి, తిరుమల వీరారెడ్డి, చావిడి జగన్నాథరెడ్డి, ప్రధానాచార్యులు సిద్దన్న పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

◆ **చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి**

నారాయణఖేడ్: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని ఖేడ్ నియోజకవర్గ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మల్‌గొండ కోరారు. మంగళవారం ఆయన ఖేడ్ మండలం వెంకటాపూర్ పరిధిలోని కిషన్‌నాయక్ తండా అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారులతో కలిసి భోజనం చేశారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించే విషయంలో నిర్లక్ష్యం వహించొద్దన్నారు.

◆ **వైభవంగా ఆలయ వార్షికోత్సవం**

రాయికోడ్(అందోల్): రాయికోడ్‌లోని ముమ్మాదేవి ఆలయ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. అభిషేకం, అలంకరణ, కుంకుమార్చన, హారతి తదితర విశేష పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నవగ్రహ మంటపదేవత పూజ, గణపతి హోమం, శ్రీసక్తంతో ముమ్మాదేవి హోమం , మహాహారతి తదితర పూజా కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు.

◆ **రోడ్ల అభివృద్ధికి కృషి**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాలనీలలో రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నాని కార్పొరేటర్ పుష్పనగేశ్ తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని 14వ బ్లాక్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. పరమేశ్ యాదవ్, మల్లేశ్, నరసింహా, దేవేందర్‌లు పాల్గొన్నారు.

◆ **శత చండీయాగానికి మంత్రికి ఆహ్వానం**

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర ఆలయ ఆవరణలో నిర్వహించే శత చండీ యాగానికి రావాలని రాష్ట్ర మంత్రి హరీశ్ రావుకు ఆహ్వాన పత్రిక అందించారు. మంగళవారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుతో కలిసి కేతకి ఆలయ చైర్మన్ నీల వెంకటేశం అందించారు. ఈ కార్యక్రమంలో నామ రవికిరణ్ పాల్గొన్నారు.

◆ **మంత్రికి వినతి**

జిన్నారం(పటాన్‌చెరు): సోలక్‌పల్లిలోని దేవాలయ భూములను రక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకులు జగన్‌రెడ్డి మంగళవారం మంత్రి హరీశ్‌రావుకు వినతి పత్రం అందించారు. సోలక్‌పల్లి అనంతపద్మనాభ స్వామి దేవాలయానికి సంబంధించిన భూముల్లో ఈద్గా నిర్మాణ పనులను చేపడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

◆ **పది పరీక్ష కేంద్రం సందర్శన**

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని పది పరీక్ష కేంద్రాన్ని మంగళవారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్ సందర్శించారు. పది పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు.

◆ **భూసార పరీక్ష ఫలితాల అందజేత**

జహీరాబాద్: రంజోల్ గ్రామానికి చెందిన రైతులకు భూసార పరీక్ష ఫలితాలను అందజేశారు. మంగళవారం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఈఓ ప్రదీప్‌కుమార్, ఉద్యానవన అధికారి అనూషరెడ్డిలు 25 మంది రైతులకు రిపోర్టులను అందజేశారు. మట్టి పరీక్షల ఆధారంగా ఎరువులు వేసుకోవాలని సూచించారు. కూరగాయల సాగుకు ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తామన్నారు.

◆ **కొనసాగుతున్న వీర భద్రేశ్వర స్వామి జాతర**

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని మెరియంపూర్ సమీపంలో శ్రీ వీర భద్రేశ్వర జాతర కొనసాగుతున్నాయి. అందులో భాగంగా రెండో రోజు మంగళవారం ఉదయం స్వామి వారికి రుద్రాభిషేకం, ఇతర ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలకు బీచ్‌కుంద మఠం పీఠాధిపతి సోమలింగ శివాచార్య హాజరయ్యారు. పూజల అనంతరం ఆయన్ను ఆలయ మర్యాదలతో కమిటీ సభ్యులు సన్మానించారు.

మైనార్టీల సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యేలు



ఇఫ్తార్‌లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి



ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఎమ్మెల్యే మదన్ రెడ్డి

హత్నూర (సంగారెడ్డి): మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. మంగళవారం హత్నూరలో సర్పంచ్ వీరస్వామి గౌడ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ హత్నూర గ్రామ కబ్రిస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేశామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడలేని విధంగా కులమతాలకు అతీతంగా పండుగలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రంజాన్ సందర్భంగా పేదలకు దుస్తులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రైతు సమావేశం మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, సర్పంచ్‌లు సుధాకర్, వీరస్వామి గౌడ్, నాయకులు పాషా భాయ్, వాజిద్, ఖదీర్, ఆసిఫ్, ఇస్మాయిల్, అజ్మత్ అలీ, నవీన్ గౌడ్, మహంకాళి నగేశ్, రాములు, కిష్టయ్య, ఆకుల మానేయ, శ్రీనివాస్, ధనుంజయ పలువురు నాయకులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్ కాలనీలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లేపల్లి లలితసోమిరెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్‌లు లచ్చిరాం నాయక్, బాలజీ, శ్రీశైలం, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్, తెల్లాపూర్ మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాల్లారెడ్డి, నాయకులు శ్రీపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే

జిన్నారం(పటాన్‌చెరు): ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో నివాసం ఉంటున్న బీఆర్‌ఎస్ కార్యకర్త చచ్చిలాల్ ఇటీవల భవనంపై నుంచి పడి మృతి చెందాడు. మృతునికి బీఆర్‌ఎస్ సభ్యత్వం ఉండటంతో పార్టీ నుంచి మంజూరైన రూ. 2లక్షల ప్రమాద బీమా చెక్కును మంగళవారం మృతుడి భార్యకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అందజేశారు. బీఆర్‌ఎస్‌లో ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండేవిధంగా సీఎం కేసీఆర్ అనేక చర్యలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చంద్రారెడ్డి, హన్మంత్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పీఏసీఎస్ నిర్మాణ పనులు



కందిలో నిర్మాణంలో ఉన్నసొసైటీ భవనం

కంది(సంగారెడ్డి): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. 40 యేండ్లుగా ఈ కార్యాలయం కందిలోని ఒక ప్రైవేటు స్థలంలో కొనసాగుతోంది. స్థలం చిన్నదిగా ఉండడంతో వరి ధాన్యం కొనుగోలుకు ఇబ్బందిగా ఉండేదని రైతులు, స్థానికుల ఫిర్యాదు మేరకు కొత్త భవన నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని సొసైటీ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. దీని కోసం 2020లో కందిలోని 615 సర్వేనంబర్‌లో ఎకరా స్థలం కేటాయించి పనులు శరవేగం చేస్తున్నట్లు చెప్పారు. ఈ భవనంలో సొసైటీ కార్యాలయంతో పాటు ఏడు షటర్లతో దుకాణ సముదాయాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పనులు ఆఖరిదశలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్‌గా సంగమేశ్వర్ పాటిల్ నియామకం



ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకమండలి

రాయికోడ్(అందోల్): రాయికోడ్‌లోని వీరభద్రేశ్వర ఆలయ పాలకవర్గాన్ని ప్రకటించారు. చైర్మన్‌గా పాంపాడ్ గ్రామానికి చెందిన ఎం.సంగమేశ్వర్ ప్రమాణ స్వీకారం చేశారు. ట్రస్ట్ సభ్యులుగా జి.సిరంజీవి, జె.అమృతమ్మ, పి.మల్లప్ప, హెచ్. మారుతిరావు తదితరులు నియమితులయ్యారు. ఎక్స్ అఫీసియో సభ్యుడిగా అర్చకుడు టి.వీరయ్య స్వామిని నియమించారు. సభ్యులతో ఈఓ మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున్ పాటిల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బస్వరాజ్ పాటిల్, నాయకులు సీహెచ్ విఠల్, వీరారెడ్డి, అబేద్‌మియా, హన్మన్న పాటిల్, జి.చంద్రశేఖర్, మల్లేశం, హన్మంత్‌రావు పాటిల్, ఇందేరి కృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



చికిత్స పొందుతున్న ప్రియాంకతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: అనారోగ్యంతో బాధపడుతున్న రోగి వైద్యఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే మాణిక్‌రావు రూ. లక్ష ఆర్థిక సాయం చేశారు. జహీరాబాద్ పట్టణంలోని అల్లీపూర్‌కు చెందిన ప్రేమ్‌కుమార్ కుమార్తె ప్రియాంక గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. దీంతో ఆమె హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్సపొందుతుందనే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు మంగళవారం రోగిని పరామర్శించారు. మెరుగైన వైద్యానికి ఆర్థిక సాయం ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఇజ్రాయిల్ బాబీ, మిథున్‌రాజ్‌లు ఉన్నారు.

అవసరానికి మించి ఎరువులు వాడొద్దు



రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ భిక్షపతి

జహీరాబాద్ టౌన్: అవసరానికి మించి ఎరువులను వాడొద్దని వ్యవసాయశాఖ జహీరాబాద్ ఏడీఏ భిక్షపతి అన్నారు. తుంకుంట గ్రామ రైతు నర్సింలు సాగు చేస్తున్న చెరకు పంటను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా పంటల మాదిరిగా చెరకు పంటకు కూడా తెగుళ్ల బెడద ఉంటుందన్నారు. తెల్లదోమ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుందన్నారు. అసిఫేట్1.5 గ్రాముల మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేస్తే తెల్లదోమను నివారించొచ్చన్నారు. ఏడీఏ వెంట ఏఈఓలు రాజు, ప్రవీణ్‌కుమార్, ఆత్మ బీటీఎం చరణ్, సర్పంచ్ కర్నె రాజు, ఉప సర్పంచ్ ఓనంరెడ్డి, రైతులు గోపాల్‌రెడ్డి, రమేష్ రెడ్డి, లక్ష్మణ్, మాణన్నలు ఉన్నారు.